# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 6 | జూన్ | 2025 | పేజీలు: 5





## ఉన్నత లక్ష్యం కోసం శ్రమించాలి

ఐటీడీఏ పి ఓఖుష్బూగుప్తా

2

# ఎదుగుదలను ఓర్వలేక ఆరోపణలు

- తాము ఎస్ టి లంబాడా జాతికి చెందిన వారమే
- రాజకీయంగా ఎదుర్కొన లేక తప్పుడు ప్రచారం
- కలేక్టర్ ఇచ్చిన గడువు లోగా ఎస్టీ అని నిరూపించుకుంటాం
- మాజీ ఇచ్చోడ మండల ఉపాధ్యక్షుడు దేవానంద్, వారి కుటుంబ సభ్యులు



**ఇచ్చోడ రూరల్ జూన్ 5, (ప్రజా జ్యోతి)** ప్రజలలో మంచి పేరు ప్రతిష్ట లు సంపాదించుకొని తాను అంచెలంచలేదుగా ఎదుగుతు న్నందుకు ఓర్వలేక కొందరు పనిగట్టుకుని తమపై, తమ కుటుంబ సభ్యులపై తప్పుడు ఆరోపణలు గుప్పిస్తున్నారని తాము ఎస్టీ కాదని అధికారు లను తప్పు దోవ పట్టిస్తున్నార ని ఇచ్చోడా మాజీ మండల ఉపా ధ్యక్షుడు చౌహాన్ దేవా నంద్, మాజీ సర్పంచులు చౌ హాన్ ప్రమీల, చౌహాన్ సునీత లు స్పష్టం చేశారు. గురువా రం ఇచ్చోడ లోని వారినివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ కొందరు స్థానికంగా త మ ఎదుగుదలను ఓరవలేక తప్పుడు ఆరోపణలు చేస్తు న్నారని వారు ఆరోపించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోని ఇటువంటి ఆరోపణలు చేస్తు న్నారని వారి పేర్కొన్నారు. గ తంలో కూడా పలుసార్లు తమ పై ఎస్టీ కాదని తప్పుడు ఆరోప ణలు చేశారని, అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక కూడా సమర్పించారని, అయినప్పటి కీ తమపై తప్పుడు ఆరోపణ లు చేస్తూనే ఉన్నారని వారు ఆ రోపించారు. తాము తాత ము త్తాతల నుండి తమ తండ్రులు కూడా ఎస్టీ ధ్రువపత్రాలతోనే కాలం వెళ్ళ దీశారని, అయిన ప్పటికీ తమ పిల్లలు కూడా

..మిగతా 2లో

## భూసమస్యల పరిష్కారానికి భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు

కలెక్టర్ అభిలాష అభినవ్

5





## ధరణి పోర్టల్ ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు

ఎమ్మెల్యే పాయల శంకర్

2



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఖానాపూర్ జూన్ 5( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశానుసారం సీజనల్ వ్యాధులు సో కకుండా అప్రమత్తంగా ఉండేందుకు గురువారం ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు జిల్లా సిపిఓ స్పెషల్ ఆఫీసర్ జీవరత్నం ఎంపీడీవో సునీత ఎంపీ ఓ రత్నాకర్ రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది మండలంలోని వివిధ గ్రామాల్లో వాతావరణ కాలుష్యం వర్షాల కారణంగాక్రిమి కీటకాలతోసీజనల్ వ్యాధులు సోకాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు





## ప్రతిష్టాత్మక COEలో సీట్లు సాధించిన కిర్గుల్ విద్యార్థులు

**బాసర జూన్ 5 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలోని కిరుగుల్ బి %గ్గానూ% విద్యార్థినులు కరండే మైత్రి మరియు సాధోల్ల అమూల్య 10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సిలెన్స్(%జూజు%)లో చోటు సాధించారు. ఇక్కడ వీరు ఇంటర్మీడియట్ తో పాటు ఎంసెట్, %××ు% మరియు %చీజుజు% లో శిక్షణ తీసుకోనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యం.నర్సారెడ్డి గారు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు వీరిని అభినందించారు. వీరితో పాటు మిగతా ముగ్గురు విద్యార్థులు కూడా వివిధ గురుకుల కాలేజీల్లో సీట్లు పొందినట్టు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



## పశువులను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

**దండేపల్లి, ప్రజాజ్యోతి:** పశువులను అక్రమంగా తరిస్తే చర్యలు తప్పవని మంచిర్యాల డీసీపీ ఎగ్గది భాస్కర్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా దండపల్లి మండలంలోని గూడెం జిల్లా పోలీస్ చెక్ పోస్ట్ ను సందర్శించారు.ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో పశు వులను అక్రమంగా రవాణా చేసే వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, దండేపల్లి ఎస్సై తహిసోద్దీన్ లక్సటిపేట ఎస్సై,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎదుగుదలను ఓర్వలేక ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి...

లంబాడ జాతికి ఎస్టీ జాతికి చెందిన వారమని 1990 నుం చి స్థానికంగా ధ్రువపత్రాలు పొంది రాజకీయంగా ఎదుగు తున్నామని అయినప్పటికీ తమ పట్ల గిట్టని వారు తప్పు డు ఆరోపణలు చేస్తున్నారని వారి పేర్కొన్నారు. గతంలో ప లుమార్లు తమపై ఎస్టీ కాదని ఆరోపణలు చేసినప్పటికీ తా ము ఎస్టీ లంబాడ తెగకు చెం దిన వారమని ఆధారాలతో సహా జిల్లా అధికారులకు నివే దిక సమర్పించామని అయిన ప్పటికీ తిరిగి మరోసారి తమ ఎస్టీ కాదని కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారి పేర్కొన్నారు. ఇటీవల కొందరు తమ జాతికి చెందినవారు గిట్టని వారు రాజకీయంగా తమను అణగదుక్కాలని కుట్రతో ఇచ్చోడలో తాము ప్రజాభిప్రాయం ప్రజాభిమానం చురగొన్న నేపథ్యంలో రాజకీయంగా ఎదుగుతున్నందుకు ఓరవలేని కొందరు దుర్మార్గులు తమ పట్ల తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు ఆరోపించారు తాము ఎస్టీకి చెందిన లంబాడ జాతికి చెందిన వారమని తమ వద్ద పూర్తి ఆధారాలు కూడా ఉన్నాయని ఏ సమయంలోనైనా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని ఇటీవల జిల్లా కలెక్టర్ తమకు నోటీసులు జారీ చేశారని 30 రోజులు ఎస్టీగా నిరూపించుకోవాలని గడువు ఇచ్చారని తాము అందుకు సిద్ధంగా ఉన్నామని పూర్తి ఆధారాలు తో సహా జిల్లా కలెక్టర్కు వివరించడానికి సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా తాము పిచ్చోడలో ప్రజల అభిమానాలు చూడగుని ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నామని అందుకని ప్రజలు తమ పట్ల నమ్మకం ఉంచి ప్రతిసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ కుటుంబ సభ్యులను మాత్రమే గెలిపిస్తున్నారని అందుకు కొందరు స్వార్ధపరులు తమ పట్ల గిట్టని వారు తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు అన్నారు. జిల్లా కలెక్టర్ ఇటీవలే తమకు ఎస్టీ కాదని చేసిన ఉత్తర్వులు పట్ల తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అవి తప్పు అని నిరూపించడానికి తాము ఎస్టు అని నిరూపించడానికి ద్రోపత్రాలతో సహా కలెక్టర్ ఇచ్చిన 30 రోజుల గడువులోగా తాము నిరూపిస్తామని తాము ఎస్టీ లంబాడ జాతికి చెందిన వారమేనని నిరూపించగలుగుతామని వారు అన్నారు. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా తమ పట్ల కొందరు గిట్టని వారు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రజాసేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని చురగొనేవారు ఇటువంటి తప్పుడు ఆరోపణలు ఏమాత్రం చేయవద్దని ఇకనైనా ప్రజలు ఉండి ప్రజాసేవకే అంకితమై ప్రజాభిమానం చురగుణాలే తప్ప ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేయవద్దని వారు హితువు పలికారు. తాము ఎస్టి లంబాడ జాతిగా చెందిన వారమేనని అన్ని ఆధారాలతో సహా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు ఈ సమావేశంలో మాజీ మండల ఉపాధ్యక్షులు చౌహాన్ దేవ్ దేవానంద్ తో పాటు మాజీ సర్పంచులు ఆయన కుటుంబ సభ్యులు చౌవాన్ ప్రమీల చౌవాన్ సునీత తదిత రులు కూడా ఉన్నారు.

## ధరణి పోర్టల్ ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు

### ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 5, (ప్రజా జ్యోతి)** గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు అన్నారు.ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సి న భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్క రించాలని సూచించారు. గురు వారం ఆదిలాబాద్ రూరల్ మండలం తంతోలి గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీక రణ ప్రక్రియను పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లా డారు. రెవెన్యూ సదస్సులకు వచ్చే రైతులకు ప్రజలకు ఎ లాంటి ఇబ్బందులు కలగకుం డా చూడాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమం లో అధికారులు మహేష్ నా యకులు దయాకర్, వెంకన్న, ముకుంద్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఉన్నత లక్ష్యం కోసం శ్రమించాలి

### ఐటీడీఏ పి ఓఖుష్బూగుప్తా

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 5, (ప్రజా జ్యోతి)** ఉన్నత లక్ష్యం కోసం విద్యా ర్థులు శ్రమించాలని హైదరా బా దులోనే మోడల్స్ కళాలలో ఉచి త ఇంటర్ ఐఐటి జేఈఈ కోచింగ్ కొరకు ఎన్నికైన విద్యా ర్థులకు ఉద్బోదించారు. గత ఏప్రిల్ మాసంలో ఆశ్రమం గు రుకుల పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థులను రాత పరీక్ష ఇంటర్వ్యూల ద్వా రా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో సంబంధించిన 15 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది, వీరికి నాణ్యమైన ఐఐటి జేఈఈ కోచింగ్ కోసం ఐటీడీఏ ద్వారా చదివిస్తున్నా మని గిరిజన విద్యార్థులో అపా రమైన ప్రతిభ ఉంటుందని వా రికి ప్రోత్సహించడం ద్వారా వారికి ఉన్నత లక్ష్యం సాధించ డానికి దోహదం చేస్తుందని, ఎంపికైన 15 మంది ప్రతిభ కలిగిన పేద గిరిజన విద్యా ర్థులని వారు జీవితంలో ఉన్న త శిఖరాలను చేరి తిరిగి గిరిజ న ప్రజలకు సేవలు అందించా లని ఆకాంక్షిస్తున్నారు, విద్యా ర్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి హైదరాబాదుకు బస్సును జెండా ఊపిరి శుభాకాంక్షలు అందజేశారు,ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అంబాజీ ఏ సి ఎం ఓ జగన్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేటి నుండి బడిబాట

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్5 , ( ప్రజాజ్యోతి ).** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి రాష్ట్ర విద్యాశాఖ తరగతుల పున ప్రారంభానికి ముందు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఈ బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నుండి ప్రారంభించనున్నారు. ఈ నెల 6 నుండి 19 ఈ వరకు బడిబాటలో వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు, సమాజంతో ఉపాధ్యాయులు పరస్పర భాగస్వామ్యం చేయడానికి ఈ కార్యక్రమం తోడ్పడే విధంగా ప్రణాళికను రూపొందించారు. గ్రామస్థాయిలోని మేధావ వర్గం, పూర్వ పాఠశాల విద్యార్థులు, వివిధ సంఘాలతో సమన్వయం కలిగేలా వినూత్న కార్యక్రమాలను నిర్వహించనున్నారు .ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం కాకుండా వివిధ కారణాలతో డ్రాప్స్ అవుతున్న విద్యార్థులను బడిలో చేర్పించడం తో పాటు పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు కూడా కళాశాల విద్యను అభ్యసించేలా ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమంలో ఓ భాగం చేశారు. 6వ తేది శుక్రవారం గ్రామసభ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో ప్రయోజనాలు తెలియజేయాలి. 7 న పాఠశాల ఆవాసంలోని ప్రతి ఇంటిని సందర్శించి బడిఈడు పిల్లలను గుర్తించాలి. 8 నుండి 10 వరకు పాఠశాల కరపత్రాలతో ఇంటింట ప్రచారం నిర్వహించి,అంగన్ వాడి కేంద్రాలలో 5 సంవత్సరాలు నిండిన పిల్లలను గుర్తించాలి. ప్రత్యేక అవసరాలుగల పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించడానికి చర్యలు తీసుకోవాలి. 11న పదవతరగతి విద్యార్థుల కార్యచరణ ప్రణాళిక పై సమీక్షించాలి. 12న విద్యార్థులకు నోటు పుస్తకాలు పుస్తకాలను అందించాలి. అమ్మ ఆదర్శకమిటీల ద్వారా చేపట్టన పనులను ప్రజా ప్రతినిధులతో ఆరంభించాలి. 13న నూతనంగా చేరిన విద్యార్థులచే




సామూహిక అక్షరాభ్యాసం చేయాలి .16న ఎఫ్ ఎల్ ఎన్ , ఎల్ యిపి డే నిర్వహించాలి.17న విలీన విద్య, బాలికా దినోత్సవం , 18 న డిజిటల్ తరగతి గదుల పై అవగాహన ,మొక్కల పెంపకం ప్రాధాన్యతను వివరించాలి 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయాలి.

# శాంతి భద్రతల పరిరక్షణయే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం

## జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపిఎస్




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 05( ప్రజా జ్యోతి )** కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్ గారు తెలియజేసారు. ఎస్పీ గారి వివరాలు: హైదరాబాద్, సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి గా పనిచేసిన పాటిల్ కాంతిలాల్ ఐపీఎస్ గారు ఈరోజు కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. 2020 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన కాంతిలాల్ గారు 2018 లో యూ.పి.ఎస్.సి సర్వీస్ ద్వార ఎంపికై భద్రాద్రి కొత్తగూడెం ఎఎస్పీ గా 2022 లో పనిచేసి, 2023 జనవరి నుండి 2024 జులై వరకు నిర్మల్ జిల్లా భైంసా ఎఎస్పీ గా, 2024 జులై నుండి హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి గా విధులు నిర్వర్తించి, ఈ రోజు కొముురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంటుందని, పౌరుల రక్షణ పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. సామాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందనీ, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని వ్యక్తిగత, మతపర దూషణలకు పాల్పడితే చర్యలు తప్పవని, ఎవరైనా సామన్య ప్రజలను, ఎవరైన వ్యక్తిగతంగా చేసుకోని సామాజిక మాధ్యమాల ద్వారా చెడు ప్రచారం చేసిన, వ్యాక్యలు చేసిన వారిపై చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా, విద్వేషాలను రెచ్చగోట్టేవారిని పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

### పచ్చని ప్రకృతే పరమ ఔషధం
### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
### పర్యావరణ ప్రగతికి పాటుపడాలి
### భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలి
### ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి
### బోథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. వెంకటేశ్వరరావు

**బోథ్, జూన్ 5 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో ఎఫ్ ఆర్ ఓ టి ప్రణయ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని వీధుల గుండా పలు శాఖల అధికారులతో కలిసి అటవీ శాఖ అధికారులు వెళుతూ పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అంబేద్కర్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటాలని పచ్చదనంతో పాడిపంటలతో సమాజం కలకలలాడుతుందని తెలిపారు. అడవి సహజ వనరును కాపాడుకుంటే మనిషికి ఎంతో ప్రయోజనం అని చెప్పారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం అటవీ శాఖలో అంకితభావంతో పనిచేస్తున్న పలువురు వాచర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ రమేష్, ఎఫ్ ఆర్ ఓ టీ ప్రణయ్, ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, రాజు యాదవ్, జాబీర్ డ్రైవర్, వాచర్లు, శీను, అశోక్, శంభు, భీమ్రావు, సందీప్, అటవీశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# భూ భారతి రెవిన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి జూన్ 5** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా సంస్కరణలు చేపట్టి ధరణి స్థానం లో భూభారతి రెవిన్యూ వ్యవస్థను ప్రవేశ పెట్టిన నేపథ్యంలో భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూభారతి రెవిన్యూ సదస్సులలో భాగంగా బుధవారం రోజు బజార్ హత్నూర్ మండలంలోని భోస్రా గ్రామ పంచాయతీలో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించారు.ఈ సదస్సు నిర్వహించడం జరిగింది. తగు సూచనలు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ లలో విరసతు కు గానీ,భూములకుసంబందించిన చిన్న చిన్న సమస్య లు ఏవైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అధికారులే స్వయంగా వచ్చి దరఖాస్తులను స్వీకరణ చేస్తున్నారు కనుక ఇలాంటి అవకాశం సద్వినియోగం చేసుకొని లాభం పొందాలని అన్నారు. ఈ సమావేశంలో మండల్ డిప్యూటీ తహసీల్దార్ పవార్ హీరాలాల్, ఆర్ ఐ లు, నూర్ సింగ్, మహేందర్, రెవిన్యూ అధికారులు కరుణాకర్ రెడ్డి, రమేష్. ఆశాతాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి శంకర్.ఏ ఈ ఓ భోజన్న. ఓ ఎస్ వికాస్ . గౌతం ఓ ఎస్. ఇట్టి కార్యక్రమంలో 17 దరఖాస్తులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సోటంకి గజానంద్ సంజీవ్. పాండురంగ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్5 ,( ప్రజాజ్యోతి).** భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెట్లు మనకు నీడను, ఆక్సిజన్‌ను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొరకు పోరాడే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ తమ జన్మదినాలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

బాసర జూన్ 5 (ప్రజా జ్యోతి) బాసర మండల కేంద్రం లోని పాపహరేశ్వర ఆలయం వద్ద ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ పథకం శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. మొక్కల పెంపకంపై దాని ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ%శీ% లో అదనపు కార్యక్రమ అధికారి(%ూూూ%) సదానందచారి,పంచాయతి అధికారి గంగాసింగ్,(%వీూ%)గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాదగౌడ్, %ూూ% అనూష, ఫిల్డ్ అసిస్టెంట్ వాజీద్ ఉపాధి హామీ కార్మికులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

లక్ష్మణచాంద, జూన్ 5 (ప్రజా జ్యోతి) మండలంలోని చామన్ పెల్లి గ్రామంలో గురువారం రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో రాధ మొక్కలు నాటారు. ఎంపీడీవో మాట్లాడుతు ప్రకృతిని మనం కాపాడినట్లయితే ప్రకృతి మనల్ని కాపాడు తుందని అన్నారు. ప్రకృతి అన్నిటికీ మూలం దానిని గౌరవించి ప్రతి ఒక్కరు మొక్కను నాటి భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. ఇంటి పరిసరాల వ్యర్థాలను, తడి పొడి చెత్తను గ్రామ పంచాయతీ వాహనంలో వేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించి ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం త్వరలో పాఠశాల పున ప్రారంభం కావడంతో తిరుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి పారిశుద్ధ్య పనులు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, ఏపీవో సరిత, పంచాయతీ కార్యదర్శులు వీణ, వనిత గ్రామస్తులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరాన్ని సందర్శించిన

# ఉన్నత వైద్య అధికారి రాథోడ్ నరేందర్



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 5** బజార్ హత్నూర్ మండల పరిధిలోని టెంబి గ్రామం లో గురువారం రోజు వైద్య అధికారులు ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంకు డాక్టర్ అలేఖ్య నాయకత్వం వహించి రోగులకు వైద్య సహాయం అందించారు. ఆదిలాబాద్ వైద్య ఉన్నత అధికారి రాథోడ్ నరేందర్ ఈ శిబిరం ను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య మందిస్తున్న తీరుతెన్నులను అడిగి తెలుసు కొని తగు సూచనలు ఇచ్చారు. వర్షాలు వచ్చే కాలం కావున ఎక్కడ పడితే నీరు తాగవద్దని తెలిపారు. నీరును కాచి చల్లారాక సేవించాలని, అట్లే వ్యక్తి గత శుభ్రత పాటించాలని, ఆరోగ్యం పట్ల వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను ఆరా తీస్తూ అక్కడ ఉన్న మందులను పరిశీలించారు బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు ఏమైనా అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి అంబులెన్స్ లో మీ సమీప పీహెచ్సీ లేదా మీ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. పలు జాగ్రత్తతో కూడిన అవగాహన కల్పించారు. ఈ శిబిరంకి టెంబిలో మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య తో పాటుగా ఎం ఎల్ ఎచ్ పిలు దివ్య,అభిషేక్,పి ఎచ్ ఎన్ ఎస్ సుశీల,సూపర్ వైజర్లు ఉల్దా రాణి, రవీందర్లు,ల్యాబ్ టెక్నిషియన్ రవి, ఆరోగ్య సహాయకులు గాజుల రామేష్, ఆరోగ్య కార్యకర్తలు విజయ,మంజుల,ఆశా కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏలేటి

లక్ష్మణచాంద, జూన్ 5 (ప్రజా జ్యోతి) మండలంలోని పార్పెల్లి గ్రామానికి చెందిన ఏఈఓ శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం రోజున పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, మాజీ సర్పంచులు సురకంటి ముత్యం రెడ్డి, పోశెట్టి, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓస రాజు, ప్రవీణ్ మండల బీజేపీ సభ్యులు ఉన్నారు.



## పర్యావరణాన్ని కాపాడుకుందాం

### బిజెపి మండల అధ్యక్షులు భిక్కు రాథోడ్

**నార్నూర్ జూన్ 05(ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ మన ఇంటి పరిశుభ్రతతోనే ప్రారంభించాలి ప్రజలందరూ తమకు తాముగా స్వచ్ఛందంగా పర్యావరణ పరిరక్షణా కాలుష్య నివారణ కోసం నడుం బిగించాలి విచ్చల విడిగా చెట్లను నరుకుతూ ప్రకృతికి విరుద్దంగా వ్యవహరించడం ద్వారా వచ్చే భావితరాలకు అనారోగ్య పరిస్థితులు తలెత్తే అవకాశాలున్నాయి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరన్నని కాపాడాలి ప్రజలందరూ ప్రభుత్వలపై అధికారుపై ఆధారపడకుండా పర్యావరణ ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నా రూ రాథోడ్ బిజెపి నాయకులూ హనుమంతు సావన్ శ్రీను మహేందర్ కపిల్ సంతోష్ రమేష్ ఉన్నారు



## పేద కుటుంబ పెళ్లికి ఆర్థిక సహాయం

### బాణోత్ గజానంద్ నాయక్

**నార్నూర్ జూన్ 05(ప్రజా జ్యోతి)** మండల కేంద్రము కి చెందిన నాము వాడే కుమార్తె కవిత పెళ్లి సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. గజానంద్ నాయక్ 5000 ఐదు వేల రూపాయిల ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట గ్రామానికి చెందిన సుభాష్ రాథోడ్ ,అవినాష్ ఆడే , గోవింద్ , గున్వంత్ తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర స్థాయిలో మెరిసిన బాసర సరస్వతి పుత్రుడికి ఎమ్మెల్యే పటేల్ అభినందన

**బాసర జూన్ 5 (ప్రజా జ్యోతి)** బాసర ఐఐటీ జేఈఈ లో 1221 ర్యాంక్ సాధించిన బాపూజీ జ్ఞాని అను దంపతులకు కుమారుడు అశ్విత్ పటేల్ కు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సన్మానించి అభినందనలు తెలిపారు.. అమ్మ వారి క్షేత్రంలో మెరిసిన ఆణిముత్యానికి శాలువాతో సన్మానించారు.. కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర హోంగార్డుల చైర్మన్ మాజీ అధ్యక్షుడు సాప్లి రమేష్, బాసర మాజీ సర్పంచ్ పోతుగంటి సతీష్వర రావు, నాయకులు శ్రీను యాదవ్ ఇతర బిజెపి నాయకులు ఉన్నారు...



## జలపాతంలో దూకి వ్యక్తి ఆత్మహత్య

**బోథ్, జూన్ 5 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని పొచ్చేర జలపాతం లో దూకి తేజపూర్ గ్రామానికి చెందిన నర్సారెడ్డి 55 అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ వివరాల ప్రకారం తేజపూర్ గ్రామానికి చెందిన నర్సారెడ్డి అనే వ్యక్తి జలపాతం లో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించే సమయంలో జలపాతం దగ్గరే ఉన్న స్థానికులు వెంటనే పోలీసులకు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. దీంతో వెంటనే హుటాహుటిన తన సిబ్బందితో జలపాతం దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే మృతదేహం గల్లంతైనట్లు పేర్కొన్నారు. అలాగే విషయాన్ని ఫైర్ సిబ్బందికి గజ ఈతగాళ్లకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ,గజా ఈతగాళ్లు , ఫైర్ సిబ్బంది కలిసి మృతదేహాన్ని బయటకి తీసుకు వచ్చినట్లుగా తెలియజేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



## పుల్సింగ్ ఆడే పరామర్శించిన గజానంద్ నాయక్

**నార్నూర్ జూనే 05(ప్రజా జ్యోతి)** మండల కేంద్రము కి చెందిన పుల్సింగ్ ఆడే అనారోగ్య పరంగా బాధ పడుతూ జిల్లా కేంద్రము లోని శ్రీ కృష ఆసుపత్రి లో వైద్య చికిత్స నిమిత్తం బర్తి అయినందున విషయం తెలుసుకున్న సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి . గజానంద్ నాయక్ హుట హుటిన ఆసుపత్రి కి వెళ్లి వారి ఆరోగ్య పరంగా వివరాలు తెలుసుకొని అక్కడి వైద్యలకు మాట్లాడి మంచి మెరుగైన వైద్యం అందించాలి నీ కొర్యారు దిగంబర్ ఆడే ప్రణీత సుర్ సింగ్ హెల్త్ సూపర్వైజర్ సంజయ్ ఆడే సుభాష్



## శ్రీ శ్రీ శ్రీ ఖాందేవ్ దేవాలయలో ప్రత్యేక పూజలు

**నార్నూర్ జూన్ 05(ప్రజా జ్యోతి)** శ్రీ శ్రీ శ్రీ ఖాందేవ్ దేవాలయ బ్రతక పూజలు మొహతురు విత్తనాలు వెశే కారియక్రమము మన్కపూర్. నార్నూర్. చిత్తగూడ మరియు వివిధ గ్రామాలనుంచి ఆదివాసీ లు నిర్వహించడం జరిగింది. ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మన్ తోడసం. మాట్లాడుతూ పంటలకు దిగుబడి రావాలని మొక్కలు చెల్లించుకున్నారు నాగోరావ్. ఐటీడీ మాజీ దారెక్టర్. మాడవి. మనకుపటేల్. మాజీ ఎంపీపీ. మెస్రం. రూపదేవపటేల్. ఆదివాసీ నాయకులు. రైసిడం ఎంత్మారావు. మెశ్రం బాధిరావు. పూజారులు. తోడసం. రాజు పటేల్. తోడసం. బాపూరావు కటోడా తోడసం. అంబాజీరాపటేల్. మెస్రం. నాగోరావ్. మెస్రం. సోంజీ. తొడడం. జంగు. మార్సకోలా. పక్కు తోడసం. ప్రశాంతబాబు.. మెస్రం. నాగేందర్. కొట్నాక్. అర్జున్. మాడవి. బాపూరావు. మాడవి. ఆనంద్రావు తదితరులు పాల్గొన్నారు



# బడి-బాట

**బోథ్, జూన్ 5 (ప్రజా జ్యోతి)**

బాలల భవితకు బంగారు బాట బడిబాటొచ్చింది
విజ్ఞాన సాధనకు అందరి పాలిట అమ్మాయి నిలిచింది
జ్ఞాన జ్యోతి వెలిగించి నీలో అజ్ఞానము తుంచింది
భావి భారత పౌరునిగా నీకు బాధ్యత తెలిపింది.. " బాలల"

బుడిబుడి నడకల అడుగుల బుడతల చేరదీయమంది.
వడివడిగా బడిగడపకు నిన్ను నడు నడుమంటుంది.
ఆటల పాటల మాటల మూటలు అందిస్తానంది.
అక్షరాల పదనిసలు నేర్వ నీకు అండగా ఉంటానంటుంది.

గణగణగణమని గంటలు మోగగా బడికి రమ్మంది.
కట్టుబట్టలు కమ్మని తిండికి రమ్మని పిలిచింది.
ఉచిత పుస్తకాలన్నీ ఇస్త నీకు ఉన్నతంగా చదవన్నది.
తరగతి గదియే దేవాలయమని తల్లి మాటగా చెప్పింది. "బాలల"

ఉన్నత విద్యావంతుల ఉపాధ్యాయుల లోకముందన్నది.
ఉరిమే ఉత్సాహంతో నేర్పే పరిజ్ఞానముందన్నది.
సాంకేతిక విజ్ఞాన పరికర సౌలభ్యముందన్నది.
అధికారుల అండదండ నిండ మనకందరికున్నదన్నది. "బాలల"

సర్కారు బడి నేడు నిన్ను సాదరంగా రమ్మంటుంది.
చదువులోని మర్మాన్ని తెలుసుకొని సక్కంగ జీవించ మంటుంది.
బడి అంటే మన భాగ్య ప్రదాత బతుకు చిత్రమదిరా.
విశ్వమందు నీ కీర్తి పతాకకు కేంద్రబిందు విదిరా!! "బాలల"

రచనజి
చిందం ఆశన్న
కవీ, రచయిత
ఆదిలాబాద్

# రైతుల ముంగిట శాస్త్రవేత్తల సలహాలు



**బోథ్, జూన్ 5 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని కౌటా బి గ్రామంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం వ్యవసాయ కళాశాల ఆదిలాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్, శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, మాజీ సర్పంచ్, స్థానిక రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. శ్రీధర్ చౌహాన్, అసోసియేట్ డీన్, వ్యవసాయ కళాశాల, అదిలాబాద్ మాట్లాడుతు వ్యవసాయంలో తక్కువ యూరియా వాడకం, అవసరం మేరకు రసాయన మందులను వినియోగించడం, ఎరువులు పురుగు మందులు మరియు గడ్డి మందుల రసీదులను భద్రపరచడం, సాగునీటి ఆదా చేయడం, పంట మార్పిడి పద్ధతి పాటించడం, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడం వంటి ఆరు అంశాల గురించి చర్చించడం జరిగింది. డా. ఎం. సురేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, వ్యవసాయ కళాశాల, అదిలాబాద్ పాల్గొని వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా చేపడుతున్న విస్తరణ కార్యక్రమా లను మరియు ఇతర మాధ్యమలైనటువంటి టీవి, వార్తా పత్రికలు, రేడియొ మరియు యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా నూతన సమాచారాన్ని ఎలా తెలుసుకోవాలి అని వివరిస్తూ, వ్యవసాయంలో తక్కువ సాగు ఖర్చు, అధిక నికర లాభాలు పొందాల్సిన ఆవశ్యకత వివరించారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**బోథ్, జూన్ 5 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని పలు గ్రామపంచాయతీలలో ఎంపీడీవో ఎల్ రమేష్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతకు పాటుపడాలని కోరారు. ప్రకృతి అన్నిటికి మూలం అని దానిని గౌరవించి అపురూపంగా కాపాడుకోవాలని ప్రజలను కోరారు. ఇంటి పరిసరాల వ్యర్థాలను తడి పొడి చెత్తను గ్రామపంచాయతీ వాహనంలోనే వేయాలని తెలిపారు. పరిశుభ్రతను పాటించాలని ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, జగదేరావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## భూసమస్యల పరిష్కారానికి

# భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్5 ( ప్రజాజ్యోతి ).** ప్రజల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం మామడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించి అమలులోకి తెచ్చిందని తెలిపారు. కుంటాల మండలంలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు రెండో విడత భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వర్తించబోతున్నామని చెప్పారు. గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు సక్రమంగా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.